క్లుప్తంగా

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి



సీఎం రేవంత్‌ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వైరా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌

వైరా: వైరా నియోజకవర్గంలోని నెలకొన్న సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డికి సచివాలయంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ వివరించారు. అదే విధంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులను మర్యాద పూర్వకంగా కలిసి వైరా సమస్యలను వివరించి నిధులు మంజూరి చేయాలన్నారు. నియోజకవర్గంలో నీటికొరత లేకుండా, పోడు భూములకు తదితర సమస్యలు పరిష్కరించాలని కోరగా.. ఈ మేరకు వైరాకు రూ.10 కోట్ల నిధులు మంజూరుకు సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు

'భట్టి'ని కలిసిన కాంగ్రెస్‌ నాయకులు



డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను కలిసిన నాయకులు

చింతకాని: డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను మండల పరిధిలోని రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ పార్టీ నాయకులు హైద్రాబాద్‌లోని ప్రజాభవన్‌లో బుధవారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన సమస్యలను భట్టి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ నాయకులు తిరుపతి గోవిందరావు, తూము అంజయ్య, గాదె రామారావు, తూము కోటేశ్వరరావు, తిరుపతి యాదయ్య, చిలుకూరి ఉపేందర్‌, పోతురాజు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

మధిర: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని మధిర తహసీల్దార్‌ వెంకటేశ్వర్లు కోరారు. బుధవారం మధిరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు కూడా నూతనంగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదు చేసుకోవడానికి 2023, నవంబర్‌ నాటికి డిగ్రీ అయిపోయి ఉండాలని తెలిపారు. డిగ్రీ మెమో ఒరిజిల్‌, ఓటరు ఐడీ, పాస్‌ ఫొటో, ఆధార్‌ కార్డు ద్వారా ఆన్‌లైన్‌ ద్వారా ఓటు హక్కును నమోదు చేసుకోవచ్చునని వివరించారు.

పాత పింఛన్‌ విధానాన్ని పునరుద్ధరించాలి

ముదిగొండ: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎస్‌ఆర్టీఏ చట్టాన్ని రద్దుచేసి పాత పింఛన్‌ విధానాన్ని పునరుద్ధరించాలని యూటీఎఫ్‌ జిల్లా అధ్యక్షుడు జీవీ నాగమల్లేశ్వరరావు డిమాండ్‌ చేశారు. మండలంలోని వెంకటాపురం పాఠశాలలో రాంబాబు అధ్యక్షతన తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్‌(టీఎస్‌యూటీఎఫ్‌) మండల మహాసభను నిర్వహించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబాబు, జిల్లా కార్యదర్శి సురేష్‌, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాంబాబు, కోటేశ్వరావు, ప్రసాద్‌, సాంబశివరావు, మండల కోశాధికారి బాబు, మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫాతిమా షేక్‌ జయంతి వేడుకలు

కొణిజర్ల: తొలితరం మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త ఫాతిమా షేక్‌ జయంతి వేడుకలను బుధవారం మండలంలోని చిన్న గోపతిలో ఘనంగా నిర్వహించారు. భారతీయ ఓబీసీ సమాఖ్య ముఖ్య సలహాదారుడు ఉస్మానియా విద్యార్థి నేత దునుకు యాలాద్రి, సర్పంచ్‌ జిల్లా మహేష్‌, ఎంపీటీసీ సభ్యుడు బూర ప్రసాద్‌, పంచాయతీ కార్యదర్శి తాళ్లూరి భార్గవి తదితరులు ఫాతిమా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అన్నం హేమలత, దప్పు కళాకారులు లక్ష్మణ్‌, జయపాల్‌,సుధాకర్‌, జ్యోతి, వెంకటరత్నం, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ

పెనుబల్లి: అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను పెనుబల్లి మండల పరిధిలోని కుప్పెనకుంట్ల, గుట్టపాడు గ్రామాల్లో భక్తులు ఇంటింటికీ తిరిగి అందించారు. జనవరి 22న అయోధ్యలో రామమందిరం ప్రారంభం కానుండటంతో అక్కడి నుంచి వచ్చిన అక్షింతలను భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఇంటింటికీ సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో సూరి శివ, గోదా శ్రీనివాసరావు, వెంకటేశ్వరరెడ్డి, పసుమర్తి వెంకటేశ్వరరావు, ప్రసాద్‌ పాల్గొన్నారు.

పొరపాట్లకు తావివ్వొద్దు..

ఎమ్మెల్యే మట్టా రాగమయి

తల్లాడ/పెనుబల్లి/కల్లూరురూరల్‌: ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా ప్రజాపాలన దరఖాస్తులను ఎలాంటి పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. బుధవారం తల్లాడ, పెనుబల్లి, కల్లూరు మండల పరిషత్‌ కార్యాలయాల్లో ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్‌ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్క దరఖాస్తును క్షున్నంగా పరిశీలించి ఆన్‌లైన్‌ చేయాలన్నారు. ఆన్‌లైన్‌ పూర్తైన తర్వాత సర్వే ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆరు గ్యారంటీలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు పెనుబల్లి మండల కేంద్రంలో మరో రెండు మీసేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కల్లూరులోని సాగర్‌ కాలువ పక్కగల డంపింగ్‌ యార్డును పరిశీలించారు. డంపింగ్‌ యార్డు పరిసరాల్లో నివసిస్తున్న ప్రజల సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్‌ రవికుమార్‌, ఎంపీడీఓ కె.శ్రీదేవి, ఎంపీటీసీ దగ్గుల రఘుపతిరెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి, ఏపీఓ కోటయ్య, మండల కాంగ్రెస్‌ నాయకులు సోమరాజు సీతారామారావు, పంది వెంకటేశ్వరరావు, ఈదా కమలాకర్‌రావు, చిలుకబత్తుల చెన్నారావు, డీటీ బాబ్జీ ప్రసాద్‌, మండల సూపర్నెంట్‌శర్మ, కాంగ్రెస్‌ నాయకులు చందర్‌రావు, కాంతారావు, ఎస్‌కె.తురాబ్‌అలీ, నగేష్‌, బాజీ, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



సత్తుపల్లిటౌన్‌: విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

650 మంది విద్యార్థులకు దుప్పట్లు వితరణ..

సత్తుపల్లిటౌన్‌: క్రమశిక్షణ అలవర్చుకొని చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్‌ మట్టా రాగమయి అన్నారు. పట్టణంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇంటిగ్రేటెడ్‌ ప్రభుత్వ హాస్టళ్లలోని 650 మంది విద్యార్థులకు ఆమె కుమార్తెలు విపంచి, విరాజి పుట్టినరోజు సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ లక్ష్మీనారాయణ, వార్డెన్‌లు బి.రాములు, బజ్జూరి వెంకటేశ్వరరావు, కృష్ణ, దారుగాబి, మాధవి, వెంకటేశ్వర్లు, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ తోట సుజలారాణి, చల్లగుళ్ల నర్సింహారావు, ఎండి కమల్‌పాషా, గాదె చెన్నారావు, చల్లారి వెంకటేశ్వరరావు, దూదిపాల రాంబాబు, మొండెద్దు కృష్ణారెడ్డి, ఎస్‌కె నాగుల్‌ మీరా పాల్గొన్నారు.

వ్యసనాలకు బానిసకావొద్దు..

సత్తుపల్లి: యువత, విద్యార్థులు గంజాయి వ్యసనాలకు బానిస కావొద్దని సత్తుపల్లి పట్టణ సీఐ జె.మోహన్‌బాబు అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చెడు వ్యసనాలకు బానిసై కొందరు వక్రమార్గంలో గంజాయిని సేవించడమే కాకుండా విక్రయిస్తున్నారనే సమాచారం ఉందని.. అటువంటి వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజానికి ఉపయోగపడాలన్నారు. విద్యార్థులకు త్వరలో కౌన్సిలింగ్‌ క్లాసులు తీసుకుంటామని, యువత పెడదోవ పట్టకుండా గంజాయి సేవించినా.. అమ్మినా చట్టప్రకారం శిక్షింపబడతారన్నారు.



సీఐ మోహన్‌బాబు

కోడి పందేలు, పేకాట సహించం..

సత్తుపల్లి ప్రాంతంలో ఎక్కడైనా కోడిపందేలు, పేకాట నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే 30మందిపై బైండోవర్‌ కేసులు నమోదు చేశామని.. వీటిపై గట్టి నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎవరైనా సమాచారం ఇస్తే గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

మండల పాస్టర్స్‌ ఫెలోషిప్‌ కమిటీ ఎన్నిక



నూతన మండల పాస్టర్స్‌ ఫెలోషిప్‌ కమిటీ

మధిర: మండల పాస్టర్స్‌ ఫెలోషిప్‌ నూతన కమిటీని బుధవారం సువార్త ప్రార్థన మందిరంలో ఎంఎంపీఎఫ్‌ సేవకుల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్‌.బాబూరావు, జనరల్‌ సెక్రటరీగా వి.జాషువా, ఉపాధ్యక్షుడిగా జి.దయాకర్‌, కోశాధికారిగా జీవరత్నం, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా కె.బాబూరావు, టి.శశికళ, జాయింట్‌ సెక్రటరీగా పొలు శ్రీను, గౌరవ సలహాదారులుగా క్రీస్తు రత్న, ఎం.ఆనందరావు, అత్తోట ఏసుదాసు, సలహాదారులుగా టి.ఆనందరావు, ఎం.కృపాకర్‌, అజయ్‌కుమార్‌, కనకాంబరం, టి.కృష్ణమూర్తి, సత్యానందం, నతనీయులు, శాంతయ్య, జాను, లంక కొండయ్య, రామారావు, జాన్‌ పీటర్‌ పాల్‌లు ఎన్నికయ్యారు. క్షన్‌ కమిటీ సభ్యులుగా నాగారవు సుబ్బారావు, కోట సత్యనారాయణ, పాలకొల్లు రాధాకృష్ణ, రాచకొండ పాండు, నిమ్మటూరి రామకృష్ణ, టోపి శ్రీను, కందుకూరు మారేశ్వరరావులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చింతల సత్యనారాయణ, మరికంటి శ్రీనివాసరావు, కొవ్వూరి వెంకటేశ్వరరావు, పంతంగి సాంబశివరావు, రాయల కోటేశ్వరరావు, కె.రామారావు తదితరులు పాల్గొన్నారు.

పెయింటర్ల మండల నూతన కమిటీ ఎన్నిక

కారేపల్లి: సింగరేణి పెయింటర్ల సంఘం మండల నూతన కమిటీని కారేపల్లి పంచపాండవుల ఆలయ ప్రాంగణం వద్ద బుధవారం ఎన్నుకున్నారు. పెయింటర్ల సంఘం మండల అధ్యక్షుడిగా సాలి శివ, ఉపాధ్యక్షుడిగా షేక్‌ అబ్దుల్లా, కార్యదర్శిగా రవి, సహాయ కార్యదర్శిగా జన్ని, కోశాధికారిగా గుర్రం నరసింహారావుతో పాటు.. గౌరవ సలహాదారుడిగా ఆదెర్ల రామారావు, సోమందుల వెంకటేశ్వర్లు, షేక్‌ ఖదీర్‌, నక్క సురేష్‌, కుమార్‌ యాదవ్‌, పాష లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ట్రస్మా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఉమాశంకర్‌రావు



ఉమాశంకర్‌రావు

కొణిజర్ల: గుర్తింపు పొందిన ప్రైవేట్‌ పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా) జిల్లా ఉపాధ్యక్షుడిగా కొణిజర్ల సమత సూపర్‌ జెమ్స్‌ పాఠశాల కరస్పాండెంట్‌, ప్రిన్సిపాల్‌ కొణతం ఉమాశంకర్‌రావు ఎన్నికయ్యారు. ఖమ్మంలో జరిగిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఉమాశంకర్‌రావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన ఉమాశంకర్‌రావును వైరా డివిజన్‌లోని ప్రైవేట్‌ పాఠశాలల యాజమాన్యం సంఘం నాయకులు అభినందించారు.

బీమా నగదు అందజేత

ఎర్రుపాలెం: మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన రైతు పొట్టేటి నాగార్జునరెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈయన పేరిట సొసైటీలో గ్రూపు ఇన్సూరెన్స్‌ చేశారు. బుధవారం ఈయన పేరిట మంజూరైన బీమా నగదు రూ.50 వేలు నగదును మృతుని సతీమణి పొట్టేటి కుమారికి మండలకేంద్రంలోని డీసీసీబీ బ్యాంక్‌ కార్యాలయంలో.. సొసైటీ చైర్మన్‌ వెన్నపూస కృష్ణారెడ్డి, బ్యాంక్‌ మేనేజర్‌ మగినం వీరభద్రం అందించారు. కార్యక్రమంలో అసిస్టెంట్‌ మేనేజర్‌ నాగలక్ష్మి, క్యాషియర్‌ భానుప్రియ, సూపర్‌ వైజర్‌ మహేష్‌, సీఈఓ బొగ్గుల శివారెడ్డి, సొసైటీ సిబ్బంది కుంపటి శ్రీనివాసరావు, కుంపటి కన్నయ్య, కాంగ్రెస్‌ నాయకులు ఉన్నారు.

కొణిజర్లలో వికసిత్‌ భారత్‌ సంకల్ప యాత్ర



క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న బీజేపీ నాయకులు

కొణిజర్ల: మండలంలో బుధవారం సర్పంచ్‌ సూరంపల్లి రామారావు అధ్యక్షతన వికసిత్‌ భారత్‌ సంకల్ప యాత్ర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు కేంద్ర ప్రభుత్వం పథకాలను వివరించారు. చేతి వృత్తులకు సంబంధించిన ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమీపంలోని బీజేపీ కార్యకర్తలను సంప్రదించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి బండారు నరేష్‌ బాబు తెలిపారు. అనంతరం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్‌రాథోడ్‌, నెల్లూరి కొటేశ్వరరావు, త్రిలోకేశ్వర్‌, సరస్వతి, కవిడ రాము, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి, హెచ్‌పీ గ్యాస్‌ డిస్ట్రిబ్యూటర్‌ కొప్పుల ప్రశాంత్‌ పాల్గొన్నారు.

పట్టణ రజక సంఘం అధ్యక్ష ఎన్నికకు నామినేషన్‌

సత్తుపల్లిరూరల్‌: సత్తుపల్లి పట్టణ రజక సంఘం అధ్యక్ష ఎన్నికలకు బెల్లంకొండ రాము దోబీఘాట్‌ భవనంలో బుధవారం నామినేషన్‌ దాఖలు చేశారు. ఈ ఎన్నికలు ఫిబ్రవరి మొదటి వారంలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం బాధ్యులు తెలిపారు. ఎల

ముందస్తు ప్రయాణం సుఖమయం

సత్తుపల్లిటౌన్‌: సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రయాణికులకు సరిపడా బస్సులు ఆర్టీసీ నడుపుతుందని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం యు.రాజ్యలక్ష్మి తెలిపారు. బుధవారం సత్తుపల్లిలో ఆమె విలేకరులతో మాట్లాడారు. సంక్రాంతికి ముందు హైద్రాబాద్‌ నుంచి సొంతూళ్లకు వచ్చే ప్రయాణికులు, పండుగ తర్వాత హైద్రాబాద్‌ వెళ్లే ప్రయాణికులు ముందస్తుగా ప్రణాళిక ప్రకారం వెళ్లాలని సూచించారు. మహాలక్ష్మి పథకం అమలులో ఉన్నందున ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ముందస్తు ప్రయాణానికి ప్రణాళిక చేసుకోవాలన్నారు.

జిల్లా స్థాయి క్రికెట్‌ పోటీలు ప్రారంభం

వైరా: సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని వైరా రాజీవ్‌ క్రికెట్‌ అసోసియేషన్‌ ఆధ్వర్యంలో వైరా అయ్యప్పస్వామి దేవాలయం సమీపంలో నిర్వహిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి క్రికెట్‌ పోటీలను బుధవారం వైరా మున్సిపల్‌ చైర్మన్‌ సూతకాని జైపాల్‌, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఏటా సంక్రాంతికి పోటీలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో రాజీవ్‌ క్రికెట్‌ క్లబ్‌ నిర్వాహకులు గరిడేపల్లి కిషోర్‌, షేక్‌ అంజాద్‌పాషా, యూత్‌ కాంగ్రెస్‌ జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్‌, కాంగ్రెస్‌ నాయకులు మిట్టపల్లి నాగి, పాదిల హరినాద్‌, శీలం వెంకటనర్సిరెడ్డి, దార్న రాజశేఖర్‌, అన్వర్‌, రవికుమార్‌ తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్‌ పోటీలు ప్రారంభిస్తున్న డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌, మున్సిపల్‌ చైర్మన్‌ జైపాల్‌

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

పెనుబల్లి: పెనుబల్లి 132/11 కేవీ విద్యుత్‌ ఉపకేంద్రంలోని మరమ్మతుల కారణంగా గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ అధికారులు తెలిపారు. ఈ విద్యుత్‌ ఉపకేంద్రం పరిధిలోని పెనుబల్లి, వీయంబంజర్‌, సీతారమపురం, బయన్నగూడెం, రామచంద్రరావుబంజర్‌, యడ్లబంజర్‌, రంగారావు బంజర్‌, నాయకులగూడెం, టేకులపల్లి గ్రామాల్లో విద్యుత్‌ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఈ-వ్యర్థాల నిర్వహణపై అవగాహన

సత్తుపల్లిరూరల్‌: గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్‌ కళాశాలలో బుధవారం ఈ-వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రైనర్‌ కె.కార్తికేశ్వరరాణి మాట్లాడుతూ.. సురక్షితమైన పద్ధతుల ద్వారా మెటీరియల్‌ను పునరుద్ధరించటం, రీసైకిల్‌ చేయటం, పర్యావరణంపై దాని ప్రతికూల ప్రభావాలను తగ్గించటానికి తగిన సాంకేతికతో ఈ-వ్యర్థాలను పునరుద్ధరించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్‌ దాసరి ప్రభాకర్‌రెడ్డి, డైరెక్టర్‌ విజయ్‌కుమార్‌, ప్రిన్సిపాల్‌ శేషారత్నకుమారి పాల్గొన్నారు.

నిత్యావసరాలు పంపిణీ

చింతకాని: మండలంలోని నాగులవంచ గ్రామంలో నిరుపేదలైన షేక్‌ సైదాబీ కుటుంబానికి బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు కొండా గోపి బుధవారం నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు ప్రతి ఒక్కరూ చేయూతను అందించాలని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శివ, రాజేష్‌, సతీష్‌, ఖాసీం, గోపి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్లు..

కల్లూరు: చారుగుండ్ల నాగేశ్వరరావు, సుశీల దంపతుల జ్ఞాపకార్థం వారి మనవళ్లు చారుగుండ్ల కిరణ్‌కుమార్‌, సందీప్‌లు స్థానిక బాలికోన్నత పాఠశాలలో 9,10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం పెన్నులు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నున్నా కృష్ణయ్య, పి.పద్మావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ల్యాప్‌టాప్‌ వితరణ

పెనుబల్లి: మండలంలోని ఉప్పలచెలక కేజీబీవీ పాఠశాలలోని పూర్వవిద్యార్థిని సనీన కి వీజీఎఫ్‌ ట్రస్ట్‌ సభ్యులు వితరణగా అందించిన ల్యాప్‌టాప్‌ను సీఐ హనూక్‌ చేతుల మీదుగా అందజేశారు. అదే విధంగా వీజీఎఫ్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో పాఠశాలలో లైబ్రరీ ఏర్పాటు చేయడంతో పాటు.. కెమిస్ట్రీ, జువాలజీ సబ్జెట్లకు గానూ రెండు నెలల గిఫ్ట్‌ ఫ్యాకల్టీని ఏర్పాటు చేశారు. పాఠశాలలో క్రీడాకారులు జాతీయ స్థాయిలో ఆడేందుకు ఎంపికైన విద్యార్థుల ప్రయాణ ఖర్చులు అందించనున్నట్లు ట్రస్ట్‌ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీసీడీఓ భూలక్ష్మి, పాఠశాల హెచ్‌ఎం జి.వెంకటరమణ, వీజీఎఫ్‌ ట్రస్టు సభ్యులు శ్రీను, నర్సింహులు, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మొక్కు చెల్లించుకున్న నాయకుడు

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్‌ నాయకుడు తుమ్మలపల్లి రమేష్‌ బుధవారం కాంగ్రెస్‌ అధికారంలోకి వచ్చినందుకు మొక్కు చెల్లించుకున్నాడు. మంత్రులుగా పొంగులేటి, తుమ్మల, భట్టి కావడం, సత్తుపల్లిలో ఎమ్మెల్యేగా మట్టా రాగమయి గెలుపొందడంతో ఆయన తిరుపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరి కాయలు కొట్టారు.

ఉచిత వైద్య శిబిరం

ముదిగొండ: మండలంలోని వల్లభిలో బుధవారం మీనాక్షి కంటి ఆస్పత్రి వైద్యులు డాక్టర్‌ శ్రీధర్‌గౌడ్‌ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలో 350మందికి కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బిచ్చాల బిక్షం, వట్టికూటి సైదులు, బిచ్చాల అన్వేష్‌, గోపి, నాగేశ్వరరావు, భాస్కర్‌, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైరా-నెమలి రూట్‌లో బస్సు ప్రారంభం

సాక్షి ఎఫెక్ట్‌..

వైరారూరల్‌: ఆర్టీసీ అధికారులు ఎట్టకేలకు వైరా - నెమలి రూట్‌లో సర్వీసు ప్రారంభించారు. రాష్ట్రప్రభుత్వం గతనెల 9వ తేదీన మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టగా, 10వ తేదీన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్‌ వైరా బస్టాండ్‌లో పథకాన్ని ప్రారంభించారు. ఈ సమయాన పలు గ్రామాలకు చెందిన ప్రజలు వైరా-నెమలి రూట్‌లో బస్సు నడపాలని ఎమ్మెల్యేను కోరగా ఆయన మధిర ఆర్టీసీ డీఎంను ఆదేశించారు. అయినా అధికారులు స్పందించలేదు. గత నెల 30వ తేదీన 'సాక్షి'ఆధ్వర్యాన నిర్వహించిన ఫోన్‌ ఇన్‌లోనూ పలువురు ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకురాగా, ఈనెల 3వ తేదీన విప్పలమడకలో నిర్వహించిన ప్రజాపాలన సభ సందర్భంగా కూడా బస్సు ప్రారంభం కాలేదని ఎమ్మెల్యే గుర్తించి ఆర్టీసీ అధికారులను మందలించారు. ఆతర్వాత ఈనెల 4న 'సాక్షి'దినపత్రిక 'మా ఊరికే బస్సేది'శీర్షికన కథనం ప్రచురితం కావడంతో స్పందించిన ఆర్టీసీ అధికారులు మంగళవారం సాయంత్రం నుండి ఖమ్మం డిపో నుంచి వైరా-నెమలి రూట్‌లో బస్సును ప్రారంభించారు. గండులపాడు, స్నానాల లక్ష్మీపురం వయా సిరిపురం మీదుగా ఏపీలోనిఎన్టీఆర్‌ జిల్లా నెమలి వరకు బస్సు రెండు ట్రిప్పులు నడవనుండడంతో సిరిపురం, గొండ్లపాలెం, పూసలపాడు, నారపునేనిపల్లి, విప్పలమడక, లింగన్నపాలెం, గరికపాడు, దాచాపురం గ్రామ ప్రజల నిరీక్షణ ఫలించినట్లయింది.



వైరా-నెమలి రూట్‌లో ప్రారంభమైన ఆర్టీసీ సర్వీస్‌

మినీ అంగన్‌వాడీలు అప్‌గ్రేడ్‌



ఏన్కూరు: అంగన్‌వాడీ టీచర్లకు ఉత్తర్వులు అందజేస్తున్న ఐసీడీఎస్‌ సీడీపీఓ దయామణి

ఏన్కూరు: మండలంలోని 13 మంది మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్‌ అంగన్‌వాడీ టీచర్లుగా అప్‌గ్రేడ్‌ చేస్తున్నట్లు బుధవారం ఉత్తర్వులు జారి చేశారు. ఈ ఉత్తర్వులను ఐసీడీఎస్‌ సీడీపీఓ దయామణి అంగన్‌వాడీ టీచర్లకు అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇక నుంచి వీరు రూ.7,800 వేతనం బదులుగా రూ.13,650 వేతనం పొందనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఆరు మినీ కేంద్రాలు..

ముదిగొండ: మండలంలోని ఆరు మినీ అంగన్‌వాడీ కేంద్రాలను ప్రధాన అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్‌ చేస్తూ.. అధికారులు అంగన్‌వాడీ టీచర్లకు నియామక పత్రాలు బుధవారం అందించారు. మండలంలోని సువర్ణాపురం, న్యూలక్ష్మీపురం, చిరుమర్రి, వనంవారికిష్టాపురం, కోదండరామాపురం, వెంకటాపురంలలోని మినీ అంగన్‌వాడీలలో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లని మెయిన్‌ అంగన్‌వాడీ టీచర్లుగా తోట కుమారి, ఎండీ షహనాజ్‌, గుంపు శాంత, జి.సునీత, రేణుక, ఉపేంద్రమ్మలకు ఐసీడీఎస్‌ ఖమ్మం రూరల్‌ ప్రాజెక్ట్‌ సీడీపీఓ కమలప్రియ, యూడీసీ అచ్యుత్‌రావులు అప్‌గ్రేడ్‌ నియామక పత్రాలు అందజేశారు.

కుర్నవల్లి సొసైటీలో విచారణ

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో బుధవారం జిల్లా సహకార బ్యాంక్‌ సీనియర్‌ అసిస్టెంట్‌ షేక్‌ మౌలానా విచారణ నిర్వహించారు. సొసైటీ డైరెక్టర్లు యరమల వెంకటేశ్వర్‌రెడ్డి, పోతురాజు కోటయ్య, శీలం వెంకటేశ్వరరెడ్డి, గోరంట్ల అక్కులు రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు సొసైటీలో జరిగిన అవకతవకలపై వినతిపత్రం అందించగా.. మంత్రి ఆదేశాల మేరకు కుర్నవల్లిలో విచారణ నిర్వహించారు. సీఈఓ నరసింహారెడ్డి, సొసైటీ చైర్మన్‌, సిబ్బందితో కలిసి మిల్లర్లతో కుమ్మక్కై రైతుల వద్ద నుంచి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు క్వింటాకు 5 నుంచి 10 కిలోలు తరుగు తీశారని, రుణమాఫీ బీఆర్‌ఎస్‌కు అనుకూలమైన వారికే వర్తింపజేశారనే ఆరోపణలపై విచారణ చేశారు. సొసైటీకి చెందిన ఇద్దరు డైరెక్టర్లు మృతి చెందగా వారి ఎన్నిక విషయంలో కేవలం ఇద్దరు డైరెక్టర్లు మాత్రమే హాజరు కాగా మిగతా డైరెక్టర్ల ఇళ్లకు వెళ్లి హాజరైనట్లుగా రిజిస్టర్‌లో చూపించి వారికి అనుకూలంగా తీర్మాణాలు చేసుకున్నారనే ఆరోపణపై విచారించారు. ముద్దునూరుకు చెందిన అనుమోలు రామారావు చేసిన మరికొన్ని అవకతవకల ఆరోపణలపై విచారణ జరిగింది. విచారణలో సొసైటీ చైర్మన్‌ ప్రదీప్‌రెడ్డి, సీఈఓ నరసింహారెడ్డి, డైరెక్టర్లు కోటయ్య, వెంకట్‌రెడ్డి, అక్కులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యమాల ద్వారానే సమస్యలు పరిష్కారం

ఏన్కూరు: భారతదేశంలో విప్లవ ప్రజా ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దండ లింగయ్య కోరారు. మండల కేంద్రంలో గ్రామీణ పేదల సంఘం సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత 30 సంవత్సరాలుగా దున్నుకోవాడానికి భూములు లేక గ్రామ సమీపంలోని పోడు, ప్రభుత్వ భూములను శుభ్రం చేసుకొని వ్యవసాయం చేస్తున్న నిరుపేదలను పోలీస్‌, ప్రభుత్వం నిర్బంధిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం నాయకులు కల్తీ రాంచంద్రయ్య, చాంద్‌మియా, వెంకన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఎంకు సన్మానం

కొణిజర్ల: కొణిజర్ల జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి కొణిజర్ల కాంప్లెక్స్‌ హెచ్‌ఎంగా, కొణిజర్ల మండల నోడల్‌ ఆఫీసర్‌గా పని చేసిన దామాల పుల్లయ్య ఇటీవల జరిగిన బదిలీలలో బోనకల్‌ మండలం రావినూతల పాఠశాలకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం ఆయనకు ఆత్మీయ అభినందన సభ నిర్వహించారు. ఎంఈఓ మోదుగు శ్యాంసన్‌, కాంప్లెక్స్‌ సహాయ కార్యదర్శి రమేష్‌, కాంప్లెక్స్‌ హెచ్‌ఎం శాంతికుమారి, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆయనను శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంకటేశ్వర్లు, లాల్‌ సయ్యద్‌, డి.వెంకటేశ్వరరావు, శివనారాయణ, హెచ్‌ఎంలు కృష్ణయ్య, మార్క్‌, కొణిజర్ల కాంప్లెక్స్‌ పరిధిలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

14న గాలి పటాల పోటీలు

ఎర్రుపాలెం: సంక్రాంతి పర్వదినం సందర్భంగా మండలకేంద్రంలో ఈ నెల 14న సాయంత్రం 3గంటలకు వాసవీక్లబ్‌, ఆర్యవైశ్య మండల కమిటీల ఆధ్వర్యంలో మండల స్థాయి గాలి పటాల (కైట్‌ పోటీలు)ను నిర్వహించనున్నట్లు వాసవి క్లబ్‌ అధ్యక్షుడు దూపగుంట్ల అప్పారావు, ఆర్యవైశ్య మండల కమిటీ అధ్యక్షుడు కొప్పు పరమేశ్వరరావులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొదలచినవారు 14వ తేదీ ఉదయం 11గంటల కల్లా తమ ఎంట్రీలను 94412-00701, 94413-10718 నంబర్లకు ఫోన్‌ చేసి సంప్రదించాలని కోరారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ.1001, 501 నగదును అందజేయనున్నట్లు తెలిపారు. ఆశక్తి కలవారు పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కల్లూరు: సంక్రాంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో బుధవారం కల్లూరు బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌ జిల్లా యూటీఎఫ్‌ సహాయ అధ్యక్షురాలు అపర్ణ, ఐద్వా మండల కార్యదర్శి తన్నీరు కృష్ణవేణి మాట్లాడుతూ.. ఈ పోటీల్లో విద్యార్థులు సమాజంలో జరుగుతున్న సమస్యలను తీసుకుని ముగ్గుల రూపంలో తీర్చిదిద్దడం జరిగిందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పద్మ, తిరువూరు మండల యూటీఎఫ్‌ అధ్యక్షురాలు ప్రమీల, తల్లాడ ఐద్వా మండల కార్యదర్శి పకీరయ్య, కల్లూరు మండల యూటీఎఫ్‌ అధ్యక్షులు రాయల నాగేశ్వరరావు, జిల్లా బాధ్యులు ఎస్‌ సతీష్‌, శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యుడు తన్నీరు కృష్ణార్జునరావు, గంపల శ్రీనివాసరావు, బట్టి నరసింహారావు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబురాలు..

సత్తుపల్లిరూరల్‌/సత్తుపల్లిటౌన్‌: సత్తుపల్లి మదర్‌థెరిస్సా ఇంజనీరింగ్‌ కళాశాల, త్రివేణి పాఠశాలల్లో బుధవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, పల్లె క్రీడలు, పతంగుల పోటీలు నిర్వహించి బహుమతుల అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్‌ చలసాని హరికృష్ణ, ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి, కరస్పాండెంట్‌ చలసాని సాంబశివరావు, చైర్మన్‌ కంచర్ల సత్యనారాయణ, జాకీర్‌ హుస్సేన్‌, కళాకారుడు గొడేటి బాలకృష్ణ, సీఆర్‌ఓ మురళీకృష్ణ, వైస్‌ ప్రిన్సిపాల్‌ పద్మ, వంశీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఫ్రెండ్స్‌ యూత్‌ ఆధ్వర్యంలో..

కొణిజర్ల: మండలంలోని పల్లిపాడులో బుధవారం ఫ్రెండ్స్‌ యూత్‌ పల్లిపాడు, సంతూర్‌ వారి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పల్లిపాడుతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మహిళలు పాల్గొన్నారు. ఈ పోటీలలో ప్రథమ బహుమతిని ఏపీలోని కృష్ణా జిల్లా తిరువూరుకు చెందిన తోట రాణి, ద్వితీయ బహుమతిని బోనకల్‌ మండలం జానకీపురానికి చెందిన బండి ఉమారాణి, తృతీయ బహుమతిని ఖమ్మంకు చెందిన పి.శ్రావణికి అందజేశారు. వీరితో పాటు మరో పది మందికి కన్సోలేషన్‌ బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్‌ యూత్‌ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్‌, సంతూర్‌ డిస్ట్రిబ్యూటర్‌ వనమా వెంకటేష్‌లు మాట్లాడుతూ.. తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గుల పోటీలు అన్నారు. కార్యక్రమంలో న్యాయ నిర్ణేతలు మిట్టపల్లి మహాలక్ష్మి, జ్యోతి, ఫ్రెండ్స్‌ యూత్‌ సభ్యులు రహీమ్‌, నరేంద్ర, రఫీ, సురేష్‌, సైదారావు, మీరా సాహెబ్‌, మురళి, మోహనరావు, కృష్ణయ్య, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.